తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ శనివారం 14 - 03 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజిలు : 4

# పదిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



## మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న

ప్రజావారధి/మోత్కూరు

విద్యార్థులు కష్టపడి చదివి పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న అన్నారు. మోత్కూరు ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు 103 మందికి శుక్రవారం ఆయన పరీక్ష ప్యాడ్లు, మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పైచదువులకు వెళ్లడానికి పదవ తరగతే ఎంతో కీలకమైందని, ఇప్పటి నుంచే ఏ లక్ష్యాన్ని పెట్టుకుని చదివితే ఉన్నత స్థానాలకు ఎదుగుతారన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని, వారి కష్టాన్ని గుర్తించి చదువుకోవాలని కోరారు. ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. ఎస్ఎస్సీలో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు కూడా అందజేస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్యాబోధన అందుతుందని, ప్రభుత్వం కూడా ఉచిత పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనంతో పాటు అన్నిరకాల వసతులు కల్పిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతిఒక్కరూ చేయూతనివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం దేవినేని అరవిందరాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## అర్హులైన ప్రజలందరికీ

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు



### మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య

### 11వ వార్డులో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

ప్రజావారధి/మోత్కూరు

అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామని, వార్డులను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని 11వ వార్డులో కౌన్సిలర్ కారుపోతుల వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. వార్డులో అవగాహన ర్యాలీ నిర్వహించి, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో చైర్మన్ స్వప్నసోమనర్సయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ




పథకాలపై అధికారులు, సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న మాట్లాడుతూ వార్డులో నెలకొన్న సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. పారిశుధ్య నిర్మూలన, తాగునీరు, వీధి లైట్లు, మురికి కాల్వలు, సీసీ రోడ్ల నిర్మాణం కోసం కృషి చేస్తానన్నారు. కోతుల సమస్యను పరిష్కరించేందుకు తగిన ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అర్హులైన పేద ప్రజలకు రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని తెలిపారు. యువత డ్రగ్స్ భారిన పడకుండా బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని కోరారు. అనంతరం వార్డు కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, 9వ వార్డు కౌన్సిలర్ బీసు శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, మేనేజర్ ప్రభాకర్, వార్డు ఆఫీసర్ సంధ్య, జూనియర్ అసిస్టెంట్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## బడ్జెట్‌లో చేనేతకు, పవర్‌లూమ్‌కు

# వేర్వేరుగా నిధులు కేటాయించాలి

- చేనేతకు రూ.2 వేల కోట్లు నిధులు ఇవ్వాలి
- ఆర్థిక మంత్రి భట్టికి చేనేత సంఘం నాయకుల వినతి



ప్రజావారధి/మోత్కూరు

వచ్చే బడ్జెట్‌లో చేనేతకు, పవర్‌లూమ్‌కు నిధులు వేర్వేరుగా కేటాయించాలని కోరుతూ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతికుమార్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేతకు, పవర్ లూమ్‌కు కలిపి బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తుండటంతో చేనేతకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. చేనేత రంగాన్ని, కార్మికులను ఆదుకునేలా 2026-27 బడ్జెట్‌లో చేనేతకు ప్రత్యేకంగా రూ.2 వేల కోట్లు, పవర్ లూమ్‌కు రూ.2 వేల కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. చేనేత కార్మికులకు త్రిఫ్ట్ పథకంలో చేనేత కార్మికుడు రూ.1200, అనుబంధ కార్మికులు రూ.800 డిపాజిట్ చేస్తే ప్రభుత్వం కూడా అంతే మొత్తం కలిపి బ్యాంకులో డిపాజిట్ చేయాలని, కానీ ప్రభుత్వం రెండు నెలలే డిపాజిట్ చేసి 9 నెలలుగా డిపాజిట్ చేయడం లేదన్నారు. చేనేత భరోసా పథకం అమలు చేస్తామని ప్రకటించి రెండేళ్లవుతున్నా అమలు కావడం లేదని, జియో ట్యాగ్ ఉన్న చేనేత కార్మికులకు నెలకు రూ.2 వేలు, అనుబంధ కార్మికులకు రూ.500 చొప్పున బ్యాంకుల్లో జమ చేయాలని, రెండేళ్లవుతున్నా ప్రభుత్వం నిధులు జమ చేయడం లేదని తెలిపారు. నేతన్న బీమా పథకంలో 59 ఏళ్లు నిండిన వారికి టెస్కో ద్వారా ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నారని, చనిపోయిన కార్మికులకు ఏడాది దాటినా ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం లేదన్నారు. గత సంవత్సరం బడ్జెట్‌లో కేవలం రూ.200 కోట్లు మాత్రమే కేటాయించడంతో పథకాలు అమలుకాక కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందని, వచ్చే బడ్జెట్‌లో ప్రభుత్వం చేనేతకు, పవర్‌లూమ్‌కు వేర్వేరుగా రూ.2 వేల కోట్ల చొప్పున నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, కార్యదర్శి ముషం నరహరి, ఉపాధ్యక్షులు వర్కాల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రజావారధి
14 - 03 - 2026

# అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



ప్రజావారధి/మోత్కూరు

వేసవిలో జరిగే అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని మోత్కూరు ఫైర్ ఆఫీసర్ ఆర్.భీముడు సూచించారు. మోత్కూరు అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంట గ్యాస్ వెలిగించేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్నచిన్న పొరపాట్లతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని, వంట చేయడం ముగిసిన వెంటనే సిలిండర్ రెగ్యులేటర్ ఆఫ్ చేయాలన్నారు. ఇంట్లో దీపం వెలిగించిన సమయంలో కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేసవిలో ఎండ తీవ్రత కారణంగా ఎక్కువ అగ్నిప్రమాదాలు జరిగే అవకాశముంటుందని, పిల్లలు నిప్పు జోలికి వెళ్లవద్దని చెప్పారు. ఏదైనా ప్రమాదాలు జరిగితే వెంటనే అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేయాలని కోరారు. విద్యాసంస్థల్లో కూడా ఫైర్ సేఫ్టీ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఓ.సత్యనాథ్, ఫైర్ సిబ్బంది డి.నరేష్, బి.రవీందర్ నాయక్, పి.రామకృష్ణ, ఎండి.సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.




# సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

ప్రజావారధి/మోత్కూరు

వ్యవసాయంలో రోజురోజుకు రసాయన ఎరువుల వాడకం పెరుగుతున్నందున రైతులకు అవగాహన కల్పించి సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని మదర్ థెరిస్సా స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ పాలిశెట్టి జులియన్ అన్నారు. మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో శుక్రవారం శ్రీ మత్స్యగిరి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల సాగులో ప్రస్తుతం రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకం విచ్చలవిడిగా పెరిగిందని, దీంతో వాటితో పండించిన ఆహార ధాన్యాలు తిని ప్రజలు రకరకాల అనారోగ్యాల భారిన పడుతున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, భవిష్యత్ తరాల కోసం రైతులను సేంద్రీయ వ్యవసాయంపై ప్రోత్సహించాలని, సేంద్రీయ వ్యవసాయంతో కలిగే లాభాలు, ప్రయోజనాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంతటి భగవంతు, ఉపసర్పంచ్ దడిపెల్లి సైదులు, మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్, సంఘం డైరెక్టర్లు ముక్కముల మత్స్యగిరి, యాస మాధవి, యాదయ్య, భూపాల్ రెడ్డి, రైతులు సింగిరెడ్డి నర్సింహారెడ్డి, గొర్ల భిక్షం, బొడిగే మత్స్యగిరి, పులగం కవిత, కొంపల్లి నర్సమ్మ, ముక్కెర్ల మహేష్, కొంపల్లి అంజయ్య, ఆళ్ల సోమప్ప, మోత్కూరు చిట్కలయ్య, నర్సయ్య, మల్లిఖార్జున, వెంకన్న, మర్రిపెల్లి ఉప్పేష్, సంఘ సీఈవో నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.